తులు కాబట్టిన్నూ సదరు శాస్త్రీలు ఈ ప్రకటన వినగానే, ఎక్కడున్నా ఒకరినొకరు కల్సుకొని (వెళ్ళేపుడు కలిసివెళ్ళని పక్షంలో) ఒకరి నొకరు తెలుసుకొని (తెలియని పక్షంలో) నిక్షేపంగా వివాహం చేసుకొని (ఇంకా చేసుకోని పక్షంలో) తదితర కార్యక్రమాలు ముగించుకొని (ఇంకా ముగించుకొనని పక్షంలో) క్షేమంగా వారి గ్రామాలకు తిరిగి రావల్సిందిగా కోరడమైంది.

ప్రకటనలు ఇంతటితో సమాప్తం.

వాతావరణం:— ఆకాశం నిర్మలంగావుంది, సూర్యుడుంటే ఎండ తీవ్రంగా వుంటుంది. ఆకాశం దట్టంగా వుంది, సూర్యుడుంటే ఎండలంత తీవ్రంగా వుండదు.

గాలిలో తేమ 10 క్వింటాళ్లు.

ఒకవేళ, మబ్బులు దట్టంగా పడితే! వాన రావచ్చును, రాకపోవచ్చును. ఒకవేళ, మబ్బులు దట్టంగా పట్టకుండావుంటే! ఎండ వుండనూవచ్చు, వుండకపోవచ్చు.

ఇకపోతే! తీరప్రాంతంలో చేపలుపట్టేవారికి సూచన...

తీవ్రంగా పెనుగాలులు వీచే ప్రశాంత వాతావరణంలో, ఆ సమయంలో సముద్రంలో అలలు వుప్పెత్తున లేచి పడుతూన్న ప్రశాంత వాతావరణంలో పడవలపైగాక కేవలం చిన్న తెప్పలపైన సముద్రంలోకి నిర్భయంగా వెళ్ళవచ్చు. కానీ పెద్ద పెద్ద చేపలను పట్టరాదు, చిన్ని చిన్ని చేపలను, కప్పపిల్లలను, పీతలను, నత్తలను, గవ్వలనే పట్టవలెను. వీలుంటే తిమింగలాలను, మొసళ్ళను పట్టవచ్చు.

ఇపుడు సమయం 7 గంటలుదాటి అయిదు నిమిషాలు అవుతూంది, ఇక ..అచ్చ తెలుగులో అంటే! అంజయ్యగారి యాసభాషలో వార్తలు. గల్లీనుండి రిలే!...

షరా:— ఈ రచన కేవలం హాస్యమే, ఎవరినీ కించిత్ పరచే ఉద్దేశం కాదు. —రచయిత.

# తీరని ఎద్దడి

రచన : అరవెల్లి ప్రభాకరరావు

* *
*

'రిక్షా వచ్చిందర్రో!' తలారికేకతో పొలం వెళ్ళాలనుకుని పరుగునా పారాతీసి గుమ్మం దిగుతున్న బాలయ్య చటుక్కున అదక్కడ ఒదిలేసి తను కట్టిన భాగ్యలక్ష్మి లాటరీ డ్రా తీస్తున్నారన్నంత సంబరంతో గబగబా పరుగెత్తాడు ఇంట్లోకి. గోడకి తగిలించున్న ఖాళీసీసా తీసుకుని ఉత్సాహలతో పెదకాపు వీధివైపు నడిచాడు.

'ఎట్రోయ్ బాలయ్యమాఁవ? కిర్సినూనెకోసమేనా? ఎల్లెల్లు' ఖాళీసీసా వూపుకుంటూ ఎదురొచ్చిన ఆదెయ్య అన్నాడు వ్యంగంగా.

'అవును, రిక్షా వచ్చినాదటగా!'

'ఆఁ ఆఁ వచ్చిందొచ్చింది. అదొచ్చిందంటే ఆరికముందెల్లి అలిసిపోయి, పులుసయిపోయి, పేణాలు గుప్పట్లో పెట్టుకుని అదిగిదుగో సీసానిండా సమురుతో వచ్చేత్తున్నాను' అంటూ ఖాళీసీసా కనవరుస్తూ, కోపంగా వీధిమలుపు తిరిగాడు.

అవును మరి కోపంరాదు. పాపం ఎండలో మాడి చెమటతో తడిచి ముద్దయిపోయాడు. కానీ ఫలితంలేదు.

బాలయ్యకు ముందే తెలుసు. అంత అవస్థ పడక తప్పదని. ఎందుకంటె గత నాల్గురోజులనుంచి ఆవూర్లో అరుదాటింతర్వాత ఏయిల్లూ వెలుగుకు నోచుకోలేదు. మందు వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడ్డం ఆవూరికి ఎన్నాళ్ళనుంచో మామ్మూలు. అంత ఎద్దడిలోను ఏ అర్ధరాత్రి పూటలోనైనా అరబిందెడునీళ్ళు అందరికీ యిబ్బందిలేకుండా దొరికేవి. కానీ, నాలుగురోజుల్నుంచి అరబుడ్డి కిరసనాయిలైనా ఆవూరి మొత్తంమీద ఏయింటా లేదు. అందుచే చీకటికి తాళలేని కొందరు ఆరుమైళ్ళదూరంలోవున్న పట్నానికి పరుగెత్తారు అక్కడైనా దొరుకుతుందేమోనన్నఆశతో. ఉహూఁ. యీ ఒక్కసరుకు తప్పించి మిగతావన్నీ అంగట్లో దొరికేయి. అదేంపాపమోగాని, అంతపట్నానికికూడా కిరసనాయిలు ఎద్దడేనట. అయినా అది పట్నం. 'కిరసనాయిలు ఎద్దడి' కరంటు లేకపోయినపుడుగాని ఉత్తపుడు కనిపించదు కదా!

మరి యీపల్లెల్లో ?

ఎల్లప్పుడూ........

టి. ఎన్. హెచ్. వారి

* సైనిక్స్ * ఆర్. ఓ.

కలర్ బనిన్లనే

ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

'అసలెందుకు అంత ఎద్దడి? కిరసనాయిలు వచ్చిందో?' ప్రతివాడికి యిదే అనుమానం. ఎక్కడచూసినా కిరసనాయిలుగురించే ఉపన్యాసాలు అసలు ఊరు ఊరంతా యీ నాల్గురోజులై అట్టుడికిన ట్లుడికిపోతున్నది.

'అబ్బబ్బా! మనవల్లకాదు మహాప్రభో, చీకట్లోనైనా హాయిగా పడుండొచ్చుకాని, యీ ఎండలోమాడి, ఒక ర్నాకరు గుద్దుకుని....' ఆదెయ్యలాగే విసిగిపోయినకొందరు ఖాళీడబ్బాలు ఊపుకుంటూ తిరిగిపోతున్నారు.

'ఉదయం ఏడింటికెళితె, యీవేళకి అరలిటరు దొరికింది; దానమ్మ దాని సిగ్గోసినారు కిర్సినూని. ఏటిది? ఆకరుకు కిర్సినూనికీ కరువు?' మరి కొంతమంది ఊసువేసుకుంటూ పోతున్నారు.

సంజీవపర్వతాన్ని అమాంతం మోసుకొస్తున్నంత ఆంజనేయుడి ఆనందంలా సీసాలో చమురు తొణికిపోతున్నా, గమనించకుండా గర్వంగా అడుగులువేసుకుంటూపోతున్నారు మరికొంతమంది కుర్రాళ్లు.

'ఏది? నాల్రోజులుబట్టి చమురుచుక్కకు వాసిపోతున్న యీవూరికి 'నింగూ, నింగూ' మంటూ. ఓ డ్రమొస్తే. ఏటి సరిపోద్ది? 'తన్నులాడుకోడం తప్పిస్తే!' అక్కడి జనాల దౌర్జన్యాన్ని, ప్రభుత్వాన్ని నోటికొచ్చినట్లు ఆడిపోసుకుంటూ చెమట్లు కార్చుకుంటూ యింటిముఖం పడుతున్నారు యింకొంతమంది.

అవన్నీ కళ్ళారాచూస్తూ, చెవులారా వింటున్న బాలయ్యకు కిరసనాయిలుమీద ఆశ చచ్చిపోయింది.

చీకటంటె భయం, మొదటి రెండ్రోజులుమాత్రమే వుండేది. నాల్గురోజుల్లో అది ఎలాగూ అలవాటుగా మారిపోయింది. మరి యిపుడు యిన్ని అవస్థలుపడి ఏ అరలిటరో పుట్టించినా, ఎన్నాళ్ళు? రెండ్రోజులుమాత్రమే. తర్వాత మళ్ళా! లాభంలేదు. కిరసనాయిలు ప్రయత్నాన్ని విరమించుకుని పొలంపోతే సీరైనా కట్టవచ్చు.' తిరుగుముఖం పట్టాలనుకున్నాడు. కానీ అంతలో గతరాత్రి జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది బాలయ్యకు.

'అవును పురిటిల్లు. పురిటికందు భూమ్మీద పడింది మొదలు రాత్రిపూట వెలుగు చూడలేదు. చీకటికే కాబోలు పిచ్చి పెడుతున్నాడు తెల్లవార్లు. యివాళ ఎలా అయినా ఎంతైనా చమురు సంపాదించాలి. చంటాన్ని దీపం వెలుగులో నిద్రబుచ్చాలి. వెనక్కుమరలే ప్రశ్న రాకూడదు' నోట్లో పడుతున్న మీసాలను చేత్తో సర్దుకుని చెమటతో నిండిన ముఖాన్ని తుండుతో తుడుచుకుని ఏకదీక్షలో ముందుకు నడిచాడు.

రిక్షాగాని, రిక్షామనిషిగాని కనిపించకుండా బెల్లంచుట్టూ చేరిన చీమలదండులా చుట్టు గుమిగూడి కెవ్వుమంటూ గోల చేస్తున్నారు కిరసనాయిలు ఎద్దడికి తట్టుకోలేని జనాలు.

ఆ వాతావరణం, కుమ్ములాట, గోల, అంతాచూస్తుంటే బాలయ్యకు పట్నంలో సినీమా బుక్కింగుదగ్గర టిక్కెట్లు కోసం తన్నులాడుకోడం, కుస్తీలుపట్టడం అన్నీ అక్షరాల కనిపిస్తున్నాయి. అయితే అక్కడికి యిక్కడికి ఒకే ఒక వ్యత్యాసాన్ని గమనించాడు బాలయ్య. అక్కడ ఖర్మకాలి టిక్కెట్టు సంపాదించుకోలేకపోయినా పావలో, పరకో ఎక్కువ పారేస్తే బ్లాకులోనైనా టిక్కెట్టు దొరుకుతుంది. దర్జాగా అనుకున్న సినీమా చూడగల్గుతాం. మరి యిక్కడ అలా కాదే?

మధ్యాహ్నం పన్నెండువరకూ ఎండలో మాడిమాడి నోరు పీకేలా 'బాబూ! ఒక్క అరలీటరు చాలు. చాలా సేపయింది నేనొచ్చి' అరిచాడు. కానీ ఎవరికెక్కవాలి! ఎవరవస్త వాళ్ళది. మనిషిని మనిషి తోసుకుని అవేవీ చేతకాని వాళ్ళు బాలయ్యలాగే ఎండలో మాడుతున్నారు. ఏక్షణంలోనైనా తమకు ఛాన్సు రాకపోతుందా అని.'

ఆలస్యమవుతున్నకొద్దీ డ్రమ్ము అడుగన పోతున్నది. డ్రమ్ముపరిస్థితి గమనించిన బాలయ్యగుండె నీరసించింది. యింకా ఆలోచిస్తూ ఎదురుచూస్తూంటె డ్రమ్ములో సరుకు శూన్యమవుతుంది.

యీరోజుకూడా చంటోన్ని చీకట్లో....?

అలా జరగటానికి వీల్లేదు. యింతసేపూ తను పడిన శ్రమ వృథా కాకూడదు; బాలయ్య ఉద్రేకంతో మోచేత్తో జనాలను మెట్టికుంటూ లోపలకు జొచ్చాడు. ఆ తోపులాటలో కొందరిచేతుల్లో సీసాలు పట్టుతప్పి బాలయ్య నిండు చమురుతో నింపేశాయి. అదేసమయంలో ఆరిపోయినచుట్టను అంటించుకోవాలని అగ్గిపెట్టి గీసాడు అంతలో ఓ మహానుభావుడు. అంతే,

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras.600079
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.